

ఎస్‌పి కె.నరసింహ

2


## సమన్వయంతో ప్రణాళిక ప్రకారం పని చేయాలి


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 14 డిసెంబర్, 2025 | పేజీలు : 04


నేడే రెండవ విడత పంచాయతీ పోలింగ్

ఓటు హక్కును వినియోగించు కోనున్న 2,52,745 మంది

సాయంత్రం వరకు ఫలితాల వెల్లడి

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/సూర్యాపేట :

రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 8 మండలాల్లో 181 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఇప్పటికే 23 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా 339 మంది ఏకగ్రీవంగా ఎన్నిక-య్యారు. దీంతో అధికారులు 158 సర్పంచ్, 1287 వార్డులకు నేడు (ఆదివారం) పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో 2,52,745 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం-చుకోనున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ముగియనుంది. అనంతరం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు మొద-లు కానుంది. సాయంత్రం ఆయా గ్రామాల్లో ఫలితాలను అధికారులు ప్రకటించే అవకాశం ఉంది.

తరువాయి 2లో

# గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్పంచ్‌లుగా బరిలో నిలిచిన అభ్యర్థులు తమదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. చిల్లాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాక భాస్కర్ తన ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి అభివృద్ధి హామీలతో ముందుకు వస్తున్నారు. నన్ను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. గ్రామ వీధులలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాస్కర్ మాట్లాడుతూ శుభ్రమైన త్రాగునీరు, డ్రైనేజ్, సిసి రోడ్లు వీధి దీపాలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు మహిళల సంక్షేమం రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పన తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసి పారదర్శక పాలన అందిస్తానని ప్రతి



సమస్యకు వెంటనే స్పందించి సర్పంచ్‌గా నిలుస్తానని భాస్కర్ అన్నారు. చిల్లాపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు.

**ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.. మహమ్మదాబాద్ సీపీఐ సర్పంచ్ అభ్యర్థి ముత్యాల అంజయ్య**

మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా ముత్యాల అంజయ్య బరిలో నిలిచారు. ఈరోజు అంజయ్య ప్రచారంలో మాట్లాడుతూ ప్రజలు ముక్తకంఠంతో సహకరించి నన్ను గెలిపించాలని కోరారు. మహమ్మదాబాద్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

**గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తా.. సర్పంచ్ అభ్యర్థి కురుమిద్దె వినోద శ్రీనివాస్**

మండలంలోని



కోతులాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ మద్దతుతో సిపిఐ అభ్యర్థిగా కురుమిద్దె వినోద శ్రీనివాస్ పోటీలో నిలిచారు. ప్రచారంలో భాగంగా గ్రామాన్ని అన్ని రంగాలలో ముం దు ఉంచుతానని హామీ ఇచ్చారు. గతంలో తమ పార్టీ అభ్యర్థి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తుచేస్తూ తను గెలిచిన వెంటనే గ్రామ అభివృద్ధికి నిధులు తెచ్చి కృషి చేస్తానని తెలిపారు.

**గ్రామంలోని సమస్యలు పరిష్క-రిస్తాం... సర్పంచ్ అభ్యర్థి పల్లె సరళ శేఖర్ రెడ్డి**

మండలంలోని లింగంవారిగూడెం గ్రామపంచాయతీ

తరువాయి 2లో

## పోలింగ్ సమర్థమంతంగా, సమన్వయంతో నిర్వహించాలి

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

ప్రజాపక్షం/వలిగొండ : రెండవ విడత పోలింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు సమర్థవంతంగా, సమన్వయంతో నిర్వహించాలి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరగనున్న వలిగొండ మండలం కేంద్రంలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల డ్యూటీలు వేసిన అధికారులందరూ వచ్చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరూ పోలింగ్ సామగ్రి అయిన బ్యాలెట్ బాక్సులు సులభంగా ఓపెన్ అవుతున్నాయ లేదా చూసుకోవాలన్నారు. మీ గ్రామ పంచాయతీకి సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, స్వస్తి గుర్తు స్టాంపు, ఫారం 9 వచ్చాయా అని చెక్ చేసుకోవాలన్నారు. పోలింగ్ సామాగ్రి ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా పోలీస్ బందోబస్తుతో వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్

## బాధ్యతాయుతంగా ఎన్నికలు

ప్రజాపక్షం/కోదాడ: రెండవ విడత ఎన్నికలను అధికారులు బాధ్యతయూతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ అన్నారు. శనివారం కోదాడ, అనంతగిరి, నడిగూడెం మండలాల సంబందించిన డిస్ట్రీబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. నడిగూడెం 16 పంచాయితీలకు 1 ఏకగ్రీవం కాగ, మిగత 15 పంచాయతీల పోలింగ్ కోరకు 136 పోలింగ్ కేంద్రాలను, కోదాడ మండలంలోని 16 పంచాయితీలకు రెండు ఏకగ్రీవం కాగ 14 పంచాయతీలకు 138 పోలింగ్ కేంద్రాలను, అనంతగిరి మండలంలోని 20 పంచాయతీలకు మూడు ఏకగ్రీవం కాగ 17 పంచాయితీలకు 139 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మండల అధికారి, జిల్లా అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని, ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తరువాత ఫలితాలను జిల్లా



తరువాయి 2లో

## గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, సిపిఎం, మిత్ర పక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి పల్లె సరళ శేఖర్ రెడ్డి ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సరళా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు గ్రామంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, మండల కేంద్రానికి దూరంగా ఉన్న గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని, గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

**హామీలు తప్పక నెరవేరుస్తాం**

**సర్పంచ్ అభ్యర్థి మామిళ్ళ గోపాల్ రెడ్డి**

జనగాం గ్రామపంచాయతీ సిపిఐ అభ్యర్థిగా మామిళ్ల గోపాల్ రెడ్డి బరిలో నిలిచారు. ప్రచారంలో భాగంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశలలో తమ పార్టీకి చెందిన అభ్యర్థులు సర్పంచ్ గా గెలుపొంది పరిపాలన కొనసాగించారని తెలిపారు. నన్ను ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గతంలో ఏ విధంగానైతే అభివృద్ధి చేశారు అదేవిధంగా జనగాం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చే దిద్దుతానని హామీ ఇచ్చారు. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అభ్యర్థులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## బాధ్యతాయుతంగా ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల అనుమతితో ప్రకటించాలన్నారు. ఒంటి గంటకు పోలింగ్ పూర్తి కాగనే రెండు గంటలకు లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఒంటి గంటకు ఓటర్లు పోలింగ్ కేంద్రంలో వచ్చిన వారికి టోకెలు జారిచేసి పోలింగ్‌కు సహకరించాలని ఆదేశించారు. అధికారులు రెండవ విడత పోలింగ్‌ను విజయవంతం చేయాన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లు సతీష్, శ్రీనివాస్, ఆర్డీవో సూర్యానారాయణ, ఎంపిడీవోలు మాల్సూర్, ఇసాక్‌హుస్సేన్, హరిసింగ్ తహసీల్దార్‌లు రామకృష్ణరెడ్డి, వాజిద్‌అలి, హిమబిందులు పాల్గొన్నారు.

## గూడెం సర్పంచ్‌ను అభినందించిన రెగట్టే



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : నార్కట్‌పల్లి మండలంలో కొండపాకగూడెం గ్రామంలో స్థానిక సంస్థలో విజయం సాధించిన సర్పంచ్ దాసరి వెంకన్న, ఉప్ప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డిలను శాలువా కప్పి నల్లగొండ గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## వారిజాల వేణుగోపాలుడి మాస కల్యాణం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం ను అత్యంత వైభవంగా చైర్మన్ దోసపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట జిల్లాలో రెండవ విడత ఎన్నికలు నేడు (ఆదివారం) 8 మండలాల పరిధిలో జరగనున్నాయి. ఇందులో సూర్యాపేట నియోజక వర్గ పరిధిలోని చివ్వెంల, పెన్‌పహాడ్ మండలాలు ఉండగా, కోదాడ నియోజక వర్గంలోని కోదాడ రూరల్, అనంతగిరి, మోతె, మునగాల, నడిగూడెం, చిలుకూరు మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో మొత్తం 181 గ్రామ పంచాయితీలు, 1628 వార్డులు ఉండగా ఇందులో 23 గ్రామ పంచాయితీలకు సర్పంచ్‌లు, 339 వార్డులకు అభ్యర్థులు ఏకగ్రీవం కాగా, రెండు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 158 సర్పంచ్, 1287 వార్డులకు అధికారులు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందులో సర్పంచ్ అభ్యర్థులుగా 493 మంది, వార్డుల బరిలో 3224 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 2,52,745 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 1,23,397, స్త్రీలు 1,29,339, ఇతరులు 9 మంది ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు 1901 మంది ప్రిసైడింగ్ అధికారులను, 2429 మంది ఓపిఓలను ఎన్నికల కమీషన్ కేటాయించింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఎన్నికలు జరగనున్న ఆయా మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను సందర్శించి విధులు నిర్వహించే అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు.

**1500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు...**

రెండవ విడత ఎన్నికలు జరగనున్న ఏనిమిది మండలాల్లో 1500 మంది పోలీస్ సిబ్బందితో ఐదు అంచెల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి కె నరసింహ తెలిపారు. వీరిలో ఇద్దరు అదనపు ఎస్‌పిలు, ఏనిమిది మంది డిఎస్‌పిలు, 15 మంది ఇన్‌స్పెక్టర్లు, 50 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు కలిపి 1500 మంది ఉన్నారు. పోలింగ్ బూతుల వద్ద 100 మీటర్ల పరిధి, పోలింగ్ లొకేషన్‌ల వద్ద 200 మీటర్ల పరిధిలో స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ముందుగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్‌లైన్ వెబ్‌కాస్టింగ్ ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. పోలింగ్ సెంటర్లు సిసి కెమెరాల ఏర్పాటు, హ్యాండ్ కెమెరాలతో పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు తెలిపారు.

## సమన్వయంతో ప్రణాళిక ప్రకారం పని చేయాలి

**ప్రజాపక్షం/చివ్వెంల :** రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా చివ్వెంల మండలంలో బందోబస్తు విధులలో హాజరౌతున్న సిబ్బంది సమన్వయంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో సిబ్బందికి విధుల నిర్వహణపై బ్రీఫింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలను వదలవద్దన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. కానీ వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, స్థానిక ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెంట్ లేకుండానే లెక్కింపు బాక్సులు తెరిచారు

### సర్పంచ్ అభ్యర్థి కళమ్మ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** వార్డుల వారిగా ఏజెంట్ లేకుండా లెక్కింపు బాక్సులు అధికారులు తెరిచారని అంటూ నాకు అన్యాయం జరిగిందని అమర భీమన్నపల్లి టిఆర్‌ఎస్ సర్పంచ్ అభ్యర్థి నడిమింటి కమలమ్మ తో పాటు వార్డు మెంబర్లు ఆరోపించారు.ఈ సందర్భంగా ఆమె దామెర భీమర పల్లి గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సిబ్బంది ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరము ఓట్ల బ్యాలెట్ బాక్స్‌లకు ఏజెంట్ల సమక్షంలో సిజు చేయడం జరిగిందన్నారు. భోజనం అనంతరము ఓట్ల లెక్కింపు చేసేటప్పుడు పోలింగ్ ఏజెంట్లను పిలిపించి తిరిగి లెక్కింపు గదిలో ఏజెంట్లు ఉండకూడదని బయటకి పంపించి ఏజెంట్లు లేకుండా సీజ్ చేసిన ఓట్ల బ్యాలెట్ బాక్సులను అధికారులు తెరిచి లెక్కింపు చేశారని ఆమె ఆరోపించారు.పోలింగ్ ఏజెంట్ లేకుండానే అధికారులు ఓట్ల పోలింగ్ బాక్సులు ఎలా తెరుస్తారని,ఎలా ఓట్ల లెక్కింపు చేస్తారని ఆమె ప్రశ్నించారు.అధికారుల అధికార పార్టీ నాయకులకు తలవగి వారు ఇష్టానుసారంగా వ్యవహరించారని అన్నారు. పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లు లేకుండా అంత నిర్ణయతో ఎలా లెక్కింపు చేస్తారని ఆమె ప్రశ్నించారు. తప్పిదాలకు పాల్పడిన అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వార్డు మెంబర్లు, 1,2,3,6,9,11,12,వరుసగా కాసా శంకర్, గురిగ సిరి, గుడ్డేటి నరసింహ, అంబాల రవి, నడిమింటి యాదయ్య, జిల్లా రవి, జిల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే నాయకులను ఎన్నుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులను సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవకులుగా నిలిచే అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోవాలన్నారు. డబ్బు, మద్యానికి ప్రలోభాలకు గురై ఓటును అమ్ముకోవద్దన్నారు. తాత్కాలిక ప్రయోజనాలకు ఓటును అమ్ముకుంటే ఐదు సంవత్సరాలు నష్టపోవాల్సి వస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ప్రజల కోసం పనిచేసే నాయకులను గెలిపించుకున్నట్లయితే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వినోద్‌నాయక్, కోటిరెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, నాగయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి, గద్వాల జిల్లాలను బిసీలు ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలు ఐక్యమత్యంతో బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక స్థానాల్లో గెలిపించుకోని బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో బీసీల ఓట్లను తమ నోట్లతో కొనుగోలు చేసి బీసీ అభ్యర్థులను ఓడించాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకోని ఓటు మనదే సీటు మనదే అనే స్ఫూర్తితో ఎన్నికల్లో బీసీలు వ్యవహరించాలన్నా. పెద్దపల్లి, గద్వాల జిల్లాలో 69శాతం బీసీలు సర్పంచ్‌లుగా గెలిచారని, నల్లగొండలోని బీసీలు ఆ జిల్లాలను ఆదర్శంగా తీసుకోని బీసీలు పెద్ద ఎత్తున సర్పంచ్‌లుగా గెలవాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, దొనేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధమంతంగా ఎన్నికలు




### సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పది గ్రామ పంచాయతీల్లో ఆదివారం జరిగే పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. శనివారం ఆయన పలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వెళ్లి సామాగ్రి పంపిణిని పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల సామాగ్రితో కేంద్రాలకు వెళ్తున్న పీవోలు, ఏపీవోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఎన్నికలను సజావుగా నిస్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. డివిజన్‌లో 250 మంది ఆర్‌వోలు, 6వేల మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. 150 మంది జోనల్ ఆఫీసర్లు ఎన్నికల సరళిని పరిశీలిస్తారని, 1500 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు, జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్,డీఏవో శ్రీనివాస్‌శర్మ, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఎంపీవో మాతంగి రమేష్, ఎంవీఐ చంద్రశేఖర్, లావణ్య, ఎంఈవో బాలునాయక్ తదితరులు ఉన్నారు.

## ఒకే జట్టుగా పనిచేయాలి:ఎస్‌పి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** సిబ్బంది అంత ఒకే జట్టుగా పనిచేయాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు సంబంధించి పెన్‌పహాడ్ మండలంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలన్నారు. సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పాదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ టి.టి.డి కళ్యాణ మడపం ప్రాంగణంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. బిఎస్ఎన్ఎల్ స్వామి పుల్లయ్య తన 18వ పడి సందర్బంగా పడిపూజను నిర్వహించారు. పూజను నంభూద్రి మధుసూదన్ గురుస్వామి నిర్వహించగా, భాస్కర్ స్వామి తన గళంతో భక్తిపాటలతో ఆలరించారు. తొలుత పట్టణంలో వివిద వాయిద్యాలతో ఊరేగింపును నిర్వహించారు. గజగజ చలిలో సైతం 500 మంది మాలధారులు హాజరై పూజను విజయవంతం చేశారు. అనంతరం మాలధారులకు బిక్షను అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కట్టుదిట్టమైన చర్యలు



### ఎస్‌పి శరత్‌చంద్రపవార్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి, దామరచర్ల మండలంలోని ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రెండ విడత ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్‌లో సుమారు 2500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి మండలానికి డీఎస్పీ, సీఐ అధికారులను పర్యవేక్షణకు నియమించామన్నారు. శాంతి, భద్రతలకు ఎన్నికల నిబంధనలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రౌడీ షీటర్లను బైండోవర్ చేశామన్నారు. ఆయన వెంట డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్, ఎస్ఐలు లక్ష్మయ్య, సతీష్‌రెడ్డిలు ఉన్నారు.

## ఉపసర్పంచ్‌కు అభినందన



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి టౌన్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్‌గా విజయం సాధించిన పల్లె నరేష్ గౌడ్‌ను తుర్కపల్లి మండల మాజీ ప్రజాప్రతినిధి భూక్య రవీందర్ నాయక్ అభినందనలతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యక్ష రాజకీయాల్లో యువత పాల్గొని సమాజానికి ఆదర్శంగా విజయాలు సాధించడం గొప్ప విషయమని, గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రవీందర్ నాయక్ అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం

### ఎస్‌పి కె.నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి కె.నరసింహ తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా రెండవ విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగనున్న చివ్వెంల, పెన్‌పహాడ్, మోతె, మునగాల, నడిగూడెం, అనంతగిరి, కోదాడ, చిలుకూరు ఈ ఎనిమిది మండలాల్లో అత్యంత నిఘా ఉంచామన్నారు. ఓటర్లు కాని వారు ఈ ఎనిమిది మండలాల్లో ఉండకూడదన్నారు.

**1500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు...**

రెండవ విడత ఎన్నికలు జరగనున్న ఎనిమిది మండలాల్లో 1500 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదంచెల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఇద్దరు అదనపు ఎస్‌పిలు, ఏనిమిది మంది డిఎస్‌పిలు, 15 మంది ఇన్‌స్పెక్టర్లు, 50 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోంగార్డులు కలిపి 1500 మంది నియమించినట్లు వివరించారు. పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్‌ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్‌లైన్ వెబ్‌కాస్టింగ్ ఉంటుందని, ఆన్‌లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సిసి కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని వివరించారు.

**ఓటర్లకు, అభ్యర్థులకు సూచనలు...**

మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా, లేదా నిర్ధారించుకోవాలి. పోలింగ్ సెంటర్‌కు సెల్‌ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంట ప్రేరేపిత వస్తువు తేవొద్దు, సెల్ఫీలు నిషేధం. మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోవాలి. పోలింగ్ రోజున ఎన్నికల సంఘం చూపిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒక్కటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. తెలియని వ్యక్తులకు ఓటర్ ఐడి లేదా ఓటర్ స్లిప్ ఇవ్వవద్దు. రహస్య పద్ధతిలో ఓటు వేయాలి. ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దు. కార్యకర్తలు, అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దు. పోలింగ్ కేంద్రంలో క్యూలైన్‌లో నిలబడి సిబ్బంది సూచనలు పాటిస్తూ మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలి. వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరిత్యా నేరం. కౌంటర్ కేంద్రాల వద్ద గుమిగూడడం చట్టరిత్యా అనుమతి లేదు. అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయి. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి. సౌండ్ సిస్టం, బాణాసంచా వినియోగించడానికి అనుమతిలేదన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తిరుగులేదు

### డిసిసి అధ్యక్షుడు పున కైలాస్ నేత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తిరుగు లేదని అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేశారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున కైలాస్ నేత అన్నారు. శనివారం నల్లగొండలోనే తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానం గెలుచుకొని 70 విజయం సాధించిందని రేపు జరగబోయే రెండు, మూడు విడత ఎన్నికలలో 80 నుంచి 90 శాతం కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. గెలిచిన అభ్యర్థులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఓడిపోయిన అభ్యర్థులు నిరుత్సాహ పడోద్దని అందరికీ అవకాశాలు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయడంతో ప్రజలు కాంగ్రెస్‌ను కంటికి రెప్పలాగా కాపాడుకున్నారని అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్‌పై అసత్య ప్రచారాలను చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి పైన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. 2014,19లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యంత భయభ్రాంతులకు గురిచేసింది బిఆర్‌ఎస్ ఏనని ఎన్నికలు సజావుగా జరిగాయని ప్రజల తీర్పును స్వాగతించాలని కోరారు. కాంగ్రెస్ గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యేలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు బోడ స్వామి,వెంకన్న, ప్రవీణ్, గౌతమ్, లింగయ్య, యాదయ్య,శ్రీనివాస్ ఉన్నారు.

## ఫ్రెండ్లీ మ్యాచ్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** క్రీడాకారులలో ఉత్సాహం నింపేందుకే ఈనెల 17న నల్లగొండ పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో జిఎంఆర్ 11 బిఆర్‌ఎస్ 11 టీమ్‌ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌పిల్ 6 క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా క్రీడాకారులను ఉత్సాహ పరిచేందుకు ఈనెల 17న మధ్యాహ్నం 3 గంటలకు ఫ్రెండ్లీ మ్యాచ్‌కు సంబంధించి శనివారం ఎన్జీ కళాశాలలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌కు విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు మరో మంత్రి, ఇండియన్ క్రికెట్ టీం మాజీ కెప్టెన్ అజహారుద్దీన్ పాల్గొంటారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మందడి శ్రీనివాసరెడ్డి, జూలకంటి శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బొజ్జ శంకర్, బుర్రి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, గుమ్మల నాగిరెడ్డి, చింతపల్లి గోపాల్, ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, పాలకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## సమష్టిగా పనిచేసి గెలిపించాలి

**ప్రజాపక్షం/చివ్వెంల :** కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కోరారు. శనివారం మండలంలోని మోదీంపురం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సగరపు సునీత ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్‌ను అన్నారం గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన కుంచాల శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను మాజీ ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సోమశేఖర్, పోగుల శ్రీకాంత్‌రెడ్డి, మట్టిపల్లి వెంకట్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా విష్ణువర్ధన్ రెడ్డి రెండోసారి విజయం



**ప్రజాపక్షం/ తుంగ-తుర్తి :** మద్దిరాల మండలంలోని కుంటపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి రెండవ సారి సర్పంచ్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సారి నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకొని నేను చేసిన అభివృద్ధిని చూసి నాపై నమ్మకం ఉంచి నన్ను రెండోసారి గ్రామ సర్పంచ్‌గా విజయానికి కృషి చేసిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓట్ల సమయంలో వచ్చి పోయే వారిని కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడే వారికే ప్రజలు పట్టం కడుతారని అన్నారు.

# ఎన్నికలకు పటిష్ట బందోబస్తు



**ప్రజాపక్షం/పోచంపల్లి :** నేడు మండల వ్యాప్తంగా రెండో దశలో జరిగే అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ప్రశాంతంగా ఓటు వేసేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పోచంపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన సిఐ రాములు, ఐదుగురు ఎస్సైలతో కలిసి పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు కానిస్టేబుల్స్‌కు సమావేశాన్ని నిర్వహించి ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసేందుకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చేపట్టవలసిన విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 188 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 నుంచి ఒంటిగంట వరకు ఎన్నికలు జరుగుతాయని ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఫలితాలు తెలిపే కీలక ఘట్టం కౌంటింగ్ పూర్తయ్యేంతవరకు ప్రతి పోలీస్‌తో పాటు మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వివిధ పార్టీ పోటీ అభ్యర్థుల విషయంలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా క్షణ క్షణం జాగరుకతతో ఉండాలని కోరారు. సహజంగానే కౌంటింగ్ కేంద్రాల వద్ద పోటీ అభ్యర్థుల మధ్య కొన్ని అనుకోని సంఘటనలు ఎదురయ్యే సందర్భాలు ఉంటాయి కాబట్టి ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉండాలని పేర్కొన్నారు. విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించేది లేదని హెచ్చరించారు. కాగా 21 గ్రామాలలో 27,497 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.13,733 మంది పురుషులు, 13,763 స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 21 గ్రామ పంచాయతీ అభ్యర్థులకు గాను ఒక సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో 20 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు గాను 51 మంది, 192 వార్డు అభ్యర్థులకు గాను 15 మంది ఏకగ్రీవం కాగా 177 మంది వార్డు సభ్యులకు 381 అభ్యర్థుల పోటీలో ఉన్న వారికి ఎన్నికలు జరగనున్నాయి. క్లస్టర్ కేంద్రాల వద్ద రూట్లవారీగా విధి నిర్వహణలో ఉన్న ప్రతి పోలీసు అధికారి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని కోరారు.

# మార్కెటింగ్ శాఖ పెన్షనర్ల పట్ల వివక్ష




### -పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్న పెన్షనర్లు

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర మార్కెటింగ్ శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుంది. ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన బెనిఫిట్స్ రాకపోగా నెల నెల అందించే పెన్షన్ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం ప్రదర్శిస్తుంది. జూలై మాసం నుంచి విడతల వారీగా ఆయా మార్కెట్ల పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల పెన్షన్‌ను నిలిపి వేస్తుంది. మొత్తం రాష్ట్రంలో 109 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా 1600 మంది పెన్షనర్లు ఉన్నారు. 73 మార్కెట్ కమిటీల నవంబర్ పెన్షన్‌కు సంబంధించి నిధులు విడుదల కాలేదు. 33 కమిటీలకు సంబంధించిన అక్టోబర్ పెన్షన్ విడుదల కాకపోగా ఆరు మార్కెట్ కమిటీలకు సంబంధించి సెప్టెంబర్ నెల పెన్షన్‌ను ఇంత వరకు చెల్లించ లేదు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్‌పై ఆధారపడి జీవించే పెన్షనర్లకు పెన్షన్ రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. నవంబర్ మాసపు పెన్షన్‌కు సంబంధించి ఏడు కోట్ల రూపాయలు పైగా బకాయి ఉండగా అక్టోబర్ మాసంలో మార్కెట్ కమిటీలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి ప్రభుత్వం మూడున్నర కోట్ల రూపాయలు బకాయి ఉన్నది. 2024 మార్చి మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారిలో చాలా మందికి బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందించ లేదు. పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ కమిటీలలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన వారికి క్రమం తప్పకుండా పెన్షన్‌ను అందించాలని కోరుతున్నారు. మొత్తంగా మార్కెట్ కమిటీలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి సుమారు రూ.16 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

**పెన్షనర్ల పట్ల వివక్ష తగదు :**

మార్కెట్ కమిటీలలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శించడం తగదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్‌లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తగు పరిశీలన చేసి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసంలో పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల సానుకూలధోరణిని ప్రదర్శించాలని పుల్లయ్య, రవికుమార్ లు కోరారు. ప్రభుత్వ తీరు మారకకుంటే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

# మలి విడత పోలింగ్‌కు కట్టుదిట్టం : సిపి




**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** నేడు జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ సునిల్‌దత్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే బలగాలు ఆయా గ్రామాలకు చేరుకున్నాయన్నారు. ప్రలోభాలకు తావులేకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛగా వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చే విధంగా అధికారయంత్రాంగా దృష్టిసారించిందన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అడిషనల్ డిసిపిల పర్యవేక్షణలో బలగాలు మోహరించినట్లు పేర్కొన్నారు. స్పెషల్ స్ట్రైకింగ్‌ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలతో పాటు ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలు నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీల్లో సరైన పత్రాలులేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షలు విలువ చేసే మద్యం సీసాలను సీజ్ చేసినట్లు సిపి తెలిపారు. అదేవిధంగా 1059 కేసుల్లో 7129 మందిని బైండోవర్ చేసినట్లు వివరించారు. గుర్తించిన 77 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నామినేషన్ల ప్రక్రియ నుంచే పోలీస్ నిఘా పెంచామన్నారు. ఆయా గ్రామాల్లో ప్రతి కదలికలపై ఏసిపి స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే గ్రామాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు ఉంటుందన్నారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలకు అనుమతిలేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సిపి సునిల్‌దత్ పరిశీలించి అక్కడ బందోబస్తులో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# అందుబాటులో లేని వైద్యులు..!




### - ఇబ్బందులు పడుతున్న రోగులు

**ప్రజాపక్షం/ బోనకల్ :** ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో ఉన్న బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వైద్యుల తీరుపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత సమయాల్లో వైద్యులు ఆసుపత్రికి హాజరుకాకపోవడం వల్ల చికిత్స కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేద ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పిహెచ్‌సికి వైద్యం కోసం వస్తుండగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి చూసి నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. చిన్న అనారోగ్యాలకే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి రావడంతో ఆర్థిక భారం పడుతోందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా గర్భిణీలకి, వృద్ధులకి, చిన్నారులకు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లేకపోవడం మరింత ఆగ్రహానికి దారితీస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించి బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులకు హాజరు కాని వైద్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య అందేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఒక బాలుడు కాలుకి రేకు తగిలి కట్ కావడంతో వైద్యం కోసం బోనకల్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలకు రాగా ఆసుపత్రిలో డాక్టర్స్ ఎవరూ అందుబాటులో లేని కారణంగా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ ద్వారా పంపించారు. బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతిని వివరణగా కోరగా, రెండవ శనివారం పబ్లిక్ హాలిడే కారణంగా డాక్టర్స్ రారు.. ఎవరు అందుబాటులో ఉండరు, స్టాఫ్ నర్స్ మాత్రమే అందుబాటులో ఉంటుందని వివరణ ఇవ్వడం జరిగింది. దీనిపై అధికారులు విచారణ చేపట్టి ప్రజలకు రోగులకు వైద్యులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### అదనపు కలెక్టర్ భాస్కరరావు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రెండో విడత మండలంలోని 31 గ్రామపంచాయతీలకు నేడు జరగనున్న ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని మండలంలో మొత్తం 34 గ్రామ పంచాయతీల గాను మూడు పంచాయతీలు సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మిగతా 31 గ్రామపంచాయతీలో నేడు ఎన్నికలు జరగనున్నాయని అందుకోసం 256 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు పురుషులు 21,299, స్త్రీలు 21,577 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఉదయం 7.00 గంటల మధ్యాహ్నం 1.00 వరకు పోలింగ్ జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2.00 ఓట్లు లెక్కింపు ప్రారంభం మై సాయంత్రం వరకు ఫలితాలు ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రాజస్వ మండలాధికారి కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వార్డు మెంబర్ అభ్యర్థి మృతి

### నివాళులు అర్పించి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

### వారి కుటుంబానికి అండగా ఉంటానని చైర్మన్ హామీ

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గుండెపోటుతో వార్డు మెంబర్ అభ్యర్థి మృతి చెందిన సంఘటన భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బస్వాపూర్ గ్రామానికి చెందిన 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వనగంటి లక్ష్మి కి శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందింది. దింతో గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ వెంటనే బస్వాపూర్ గ్రామానికి చేరుకొని మృత దేహం పై పువ్వుల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపిపి వెంకట స్వామి, మాజీ సర్పంచ్ ఉడుత సత్యానారాయణ, ఉడుత నరేష్, సాయి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయం బాధ్యతను పెంచింది

### కోమటిరెడ్డి సంతోష్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని చిన్న లక్ష్మపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల బరిలో నిలిచి అత్యంత ఘనవిజయం సాధించిన కోమటిరెడ్డి సంతోష్ భాస్కర్ రెడ్డి గ్రామ సర్పంచ్ విజయం ఊరిపై తమకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. గ్రామంలో ప్రతి సమస్యను గుర్తించి కచ్చితంగా సాధ్యమైన మేరకు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. తన గెలుపులో వెన్నుదన్నుగా నిలిచిన యువతకు, గ్రామ ప్రజలకు పొట్టిమర్రి తండా ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గెలుపు ఒకింత సంతోషాన్ని, మరింత బాధ్యతను పెంచిందన్నారు. గ్రామ ఉపసర్పంచ్‌గా ముడావత్ పార్వతి చిన్నా నాయక్, వార్డుమెంబర్లుగా రమావత్ నరేష్, దుబాల సునితరెడ్డి, ఒర్సు రాములు, ధీరావత్ సరిత, గోపనబోయిన మహేష్, బోళ్ళ నర్సింహులు, మోత్కుపల్లి రాజు ఎన్నికయ్యారు. గ్రామంలో ఎలాంటి తారతమ్యం లేకుండా అందరి భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని సంతోష భాస్కర్ రెడ్డి తెలిపారు.

# జేరిపోతుల కర్ణాకర్ ఘనవిజయం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి జేరిపోతుల కర్ణాకర్ బిఆర్ఎస్ అభ్యర్థిపై 336 ఓట్లతో మెజార్టీ సాధించి సర్పంచ్‌గా విజయం సాధించాడు. చిన్నవయస్సులో రాజకీయాల్లో అడుగుపెట్టి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీలో నిలిచి, గెలిచిన సందర్భంగా పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మద్దతుదారులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఉపసర్పంచ్‌గా జిట్టా కిషన్ యాదవ్, వార్డుమెంబర్‌గా కాంగ్రెస్ నాయకులు గెలుపొందారు. ఈ సందర్భంగా జేరిపోతుల కర్ణాకర్ తన గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్, ధ్యానబోయిన బొందయ్య, బాలయ్య, దుర్గయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.